


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 98 | ఆదివారం 30 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 98 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 30 SUNDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించను న్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది.మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

## దంతులవారిగూడెంలో రోడ్డు నిర్మించండి: గ్రామసభలో ప్రజల వినతి



నూజివీడు :
నూజివీడు మండలంలోని తుక్కులూరు గ్రామ పంచాయతీ శివారు దంతుల వారి గూడెం గ్రామంలో శనివారం సాయంత్రం మండల పరిషత్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. మండల పరిషత్ ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో సైనేజ్ బేగం మాట్లాడుతూ ఏలూరు జిల్లా కలెక్టర్ దంతుల వారి గూడెం కు రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయగా తుక్కులూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పెద్దగా జనం లేని ప్రాంతానికి 86 లక్షల రూపాయలు వెచ్చించి రోడ్డు ఎందుకు నిర్మిస్తున్నారని, ప్రధాన గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయాలని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. గ్రామంలోని వారు ఫిర్యాదు సారాంశాన్ని విని ఆవేదనతో కూడిన ఆవేశాన్ని వ్యక్తం చేశారు. వందేళ్ళ క్రితం ఏర్పడిన ఈ శివారు గ్రామంలో సుమారు 50 కుటుంబాలు దళితులే జీవిస్తున్నారని, ఇక్కడ రోడ్డు నిర్మిస్తే ఫిర్యాదుదారునికి ఏర్పడే ఆటంకం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. ఫిర్యాదుదారుడు కూడా ఈ గ్రామసభకు రావాలని పట్టు పట్టారు. ఫిర్యాదు దారుడు అందుబా టులో లేకపోవడం వలన సభను కొనసాగించారు. గ్రామ సర్పంచ్ చంద్రిక, పంచాయతీ రాజ్ ఏఈ విజయ్ గోపాల్ లు మాట్లాడుతూ ఏలూరు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన రహదారి పనులకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఇందుకు రాష్ట్ర మంత్రి పార్థసారథి కూడా సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ తొమ్మండ్రు బుజ్జి, గ్రామ ఉపసర్పంచ్ కాసులు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రామసభ ద్వారా ఇక్కడ రోడ్డు నిర్మించాలని తీర్మానించినట్లు తెలిపారు. తాము ఎప్పుడూ రోడ్డు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గ్రామస్తులు అందరితో రోడ్డు నిర్మాణం కావాలని తీర్మానం చేస్తూ సంతకాలు సేకరించారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

- ముఖ్యమంత్రి సహాయ నిధి, కార్యకర్తల సంక్షేమ నిధితో అండ
- మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర.




మచిలీపట్నం :పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గారు పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. 26 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.15.62 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 455 మందికి రూ.5 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించినట్లు తెలిపారు. అదే సమయంలో పార్టీ కార్యకర్తలకు సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం అందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురికి పార్టీ సంక్షేమ నిధి నుండి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాం. కరగ్రహారంకు చెందిన వల్లభనేని మస్తాన్, 13వ డివిజన్ రామానాయుడు పేటకు చెందిన పట్నాల సుబ్బారావు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు. కష్టంలో ఉండే ప్రతి పేద వారికి అండగా నిలిచినపుడే అసలైన సంతృప్తి అన్నారు.రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి రంగంలో అభ్యున్నతి పథంలో నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలో కవర్ కాని చికిత్సలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తున్నాం. వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నాం. ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను హామీ మేరకు అమలు చేసి చూపించాం. పేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. విశాఖ కేంద్రంగా రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. గూగుల్ రాకతో అదానీ, రిలయన్స్ కూడా డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతలు రాద్ధాంతం చేయాలనుకుని బొక్కబోర్లా పడ్డారు. గత ఐదేళ్ల పాలనా కాలంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేయకుండా కమిషన్లు దండుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలని నిర్ణయించాం. మెడికల్ విద్య, వైద్యంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల్ని రెచ్చగొట్టి కాలం నెట్టుకు రావాలనుకునే జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తులకు బుద్ధి చెబుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.కార్యక్రమంలో బీజేపీ ఇంఛార్జి సోడిశెట్టి బాలాజీ, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్ గారు, టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి గారు, క్లస్టర్ ఇంఛార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల అనిల్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, పిప్పళ్ల వెంకన్న, టౌన్ పార్టీ మాజీ అధ్యక్షులు ఇలియాస్ బాషా, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణికుమార్, మండలపార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత అమరావతి భూసేకరణ

### చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసే కరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపి స్తోందని ఆరోపిం చారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావా లా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు.తొలి విడతలో సేకరించిన 54 వేల ఎకరాల్లో ప్రపంచ స్థాయి నగరం ఎక్కడ నిర్మించారని షర్మిల ప్రశ్నించారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు.దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా, ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు.రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.


## పిన్నెల్లి సోదరుల పాపం పండింది: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

అమరావతి: పిన్నెల్లి సోదరులపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. బడుగు, బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరులని ఆరోపించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కళ్ళు నెత్తికెక్కేలా పేట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబమని విమర్శించారు.మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి, తాలిబన్ల వలె ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని తీవ్రంగా విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంగా, అరాచకాలకు అడ్డాగా మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సహజ వనరులన్నింటినీ దోచుకున్నారని, మాఫియాను నడిపించారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా నిర్మూలించాలన్నట్టుగా బరితెగించారని మండిపడ్డారు. ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణ హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.జగన్‌మోహన్‌రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో గత ఐదేళ్లలో పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైందని, అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేశారని, సీఐపైనే హత్యాయత్నం చేసి బరితెగించారని అన్నారు.ఐదేళ్ల పాటు మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాలను తమ వ్యక్తిగత జాగీరుగా మార్చుకుని, బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూపరాక్షసులు ఈ రోజు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. వంద గొడ్లు తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లికి అతికినట్లుగా సరిపోతుందని ఆయన అన్నారు.



"చేసిన పాపాలు ఊరికే పోతాయా. సుప్రీంకోర్టు నిన్న పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. ఇక వీళ్లకు జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గరలోనే ఉంది" అని బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

## వాస్తు బాగోలేదు, అమరావతి రైతుల అభ్యంతరం – ప్రభుత్వం కీలక నిర్ణయం..!




అమరావతి: అమరావతి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఆర్థిక సంస్థలకు శంకుస్థాపన చేసారు. అటు కేబినెట్ లో రెండో విడత లాండ్ పూలింగ్ కు నిర్ణయించారు. లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక.. సీఎం చంద్రబాబు నియమించిన త్రిసభ్య కమిటీ వద్ద రైతులు తాజాగా వాస్తు సమస్యను ప్రస్తావించారు. దీంతో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.అమరావతిలో రెండో విడత లాండ్ పూలింగ్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా, రైతుల సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు నియమించిన త్రిసభ్య కమిటీ శనివారం భేటీ అయింది. రైతుల సమస్యల పైన చర్చించింది. పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. కాగా, ఈ సమావేశంలో వాస్తు ఇబ్బందుల పైన చర్చకు వచ్చింది. అమరావతిలో 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపినట్లు వివరించారు. ఒక వేళ వాస్తు బాలేని రైతులు తమకు వేరే చోట కావాలని కోరితే కేటాయిస్తారని హామీ ఇచ్చారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని వివరించారు. హెల్త్ కార్డ్, పెన్షన్ సమస్యలు ఒక నెలలో పరిష్కారం అవుతాయని వెల్లడించారు.కాగా, లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సేపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అదే విధంగా..అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుం టోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంతాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు.వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంతాల్లో ఎవరికైతే ప్లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్ని వెరిఫై చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూములు విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందని హామీ ఇచ్చారు.

# పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డితో పొన్నూరు కాంగ్రెస్ నాయకులు భేటీ



రాయల్ జర్నలిజం (అమరావతి) నవంబర్ 29 : పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అందే దిలీప్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డిని ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాల నుంచి పలువురు స్థానిక నాయకులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పొన్నూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గాదె నాగేశ్వరరావు రాజీనామా చేసిన నేపథ్యంలో ఏర్పడిన పరిస్థితులను, పార్టీ బలపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను దిలీప్ షర్మిలా రెడ్డికి వివరించారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, పార్టీ అంతర్గత సమస్యలు, శ్రేణుల అభిప్రాయాలను కూడా నాయకులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ రాబోయే డిసెంబర్ 2 న పొన్నూరు పట్టణంలో జరుగనున్న అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి 'సంఘటన్ శ్రీజన్ అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఆబ్జర్వర్, కర్ణాటక రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌమ్య రెడ్డి అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతం, శ్రేణుల ఐక్యత గ్రామ%-%వార్డు స్థాయి కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశం దృష్టి సారించనున్నట్లు సమాచారం.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల వ్యతిరేకతే ప్రభుత్వం పతనానికి దారి చూపనుంది: దొంతిరెడ్డి వేమారెడ్డి






రాయల్ జర్నలిజం (మంగళగిరి) నవంబర్ 29 : రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న కూటమి ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఇదే ప్రజాభిప్రాయం ప్రభుత్వం పతనానికి కారణమవుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సేకరించిన పత్రాల కంప్యూటరైజేషన్‌ను ఆత్మకూరు బైపాస్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని 42 గ్రామాలు, 55 వార్డుల నుండి 50 వేలకుపైగా సంతకాలు వచ్చాయని తెలిపారు. సంతకాల సేకరణలో పాల్గొంటున్న ప్రతి మధ్యతరగతి కుటుంబం ప్రభుత్వం నడిపే మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లు లేకపోతే తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందో ఆందోళన వ్యక్తం చేస్తోందని వేమారెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ సీట్లలో కోతపడి, విద్యార్థుల రిజర్వేషన్లపై ప్రభావం పడుతుందన్న భయంతో యువత భారీగా ముందుకు వస్తోందన్నారు. ఇతర రాష్ట్రాల్లో విఫలమైన ప్రైవేటీకరణ విధానాలను చంద్రబాబు ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. "చంద్రబాబు ఎప్పుడూ చేసిన హామీలు తప్ప ప్రజల కోసం చేసే పని లేదు. ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాలే ఆయన పాలనలో ప్రధాన లక్షణం" అని వేమారెడ్డి వ్యాఖ్యానించారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంట్ వంటి పథకాలు లక్షలాది పేదలకు ఆశీర్వాదంగా నిలిచాయని చెప్పారు. ఆ దారినే కొనసాగిస్తూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు వార్షిక సహాయం, పంట భీమా వంటి పథకాలతో పేదలను అండగా నిలిచారని వివరించారు. మూడు సంవత్సరాల్లో ఐదు మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొచ్చిన జగన్ ప్రభుత్వాన్ని వేగంగా సాగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ జెండా ఎగరేస్తోందని వేమారెడ్డి ఆరోపించారు. "నిజాం షుగర్ ఫ్యాక్టరీ వంటి ఆస్తులను అమ్మి రాష్ట్రానికి నష్టమే చేసిన చంద్రబాబు, ఇప్పుడు విద్య%-%వైద్యాన్ని కూడా మార్కెట్ చేతుల్లో పెట్టాలని చూస్తున్నారు" అని విమర్శించారు. కోటి సంతకాల సేకరణలో ప్రజల స్పందన చూస్తుంటే, కూటమి ప్రభుత్వం కొద్ది రోజుల్లోనే ప్రజా తీర్పును ఎదుర్కోవాల్సి వస్తుందని వేమారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు భీమిరెడ్డి శరన్ కుమార్ రెడ్డి, మహిళా విభాగ అధ్యక్షురాలు సంకె సునీత, యువజన విభాగ అధ్యక్షుడు మాదాల గోపికృష్ణ, తమ్మిశెట్టి గౌతమి, రాష్ట్ర పంచాయతీ విభాగ కార్యదర్శి ఎం.డి. ఫిరోజ్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రజాక్, గర్నెపూడి శివప్రసాద్, మందపాటి అజయ్ కుమార్, బొట్టు రవి, నునుసావత్ దేవ కుమార్ నాయక్, అక్బర్ అలీ, రాచకొండ వెంకటేశ్వరరావు, మల్లవరపు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 29 : ధాన్యం సేకరణ ప్రక్రియ అత్యంత వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఆన్ లైన్ నమోదుపై ఆరా తీశారు. రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు, పరిష్కారాలపై సమీక్షించారు. టోల్ ఫ్రీ నెంబర్, కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ పనితీరుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సిబ్బంది మరింత అప్రమత్తతతో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రైతులకు అవసరమైన గోనె సంచులు అందించే బాధ్యత పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పై ఉందన్నారు. రైస్ మిల్లర్ల యజమానుల బ్యాంకుల పూచీకతను పౌరసరఫరాల శాఖ అధికారి చూసుకోవాలన్నారు. భారీ వర్షాలు ఉన్నందున ధాన్యం పంట కోయవద్దని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే పంట కోత జరిగితే తక్షణమే రైతు సేవ కేంద్రాలలో ధాన్యం సేకరణ చేయాలన్నారు. ఆయన వెంట డీఎస్ఓ జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# దిత్వాహ్ తుపాను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలి: కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 29 : దిత్వాహ్ తుపాను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దిత్వాహ్ తుపాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని కలెక్టర్ చెప్పారు. బోట్లను సముద్రంలోకి అనుమతించేది లేదన్నారు. ఆ మేరకు మత్స్యశాఖ అధికారులు, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తాకుతూ తుపాను వెళ్తుందన్నారు. బాపట్ల జిల్లా వరకు తుపాను తాకిడి ఉండవచ్చన్నారు. బాపట్ల జిల్లాకు భారీ వర్ష సూచన ఉందన్నారు. తుపాను తీరం దాటే వరకు ఆయా శాఖల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వారికి కేటాయించిన విధులు బాధ్యతతో చేపట్టాలన్నారు. వర్షం అధికమైతే పంట కాల్వలు గండు పడే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతాలలో ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పంట కాల్వలపై ఉన్న కల్వర్టుల వద్ద పూడికతీత పనులు చేపట్టాలని, గుర్రపుడెక్కలను తొలగించాలన్నారు. ఇప్పటికే చెరువులు, కాల్వ కట్టలు తెగిన ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చాలన్నారు. భారీ వర్షాలకు విద్యుత్ తీగలు, స్తంభాలు దెబ్బతింటే తక్షణమే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. తాగునీరు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి పథకాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థుల సంరక్షణను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన నివేదిక ఇవ్వాలన్నారు. అధికారులు ఫోన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్.ఎస్.ఎ ఆధ్వర్యంలో విస్తృత విద్యా మానిటరింగ్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 29 : జిల్లా పరిధిలోని పాఠశాలల్లో బోధన%-%అభ్యసన నాణ్యతను అంచనా వెయ్యడానికి సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు శుక్రవారం విస్తృత మానిటరింగ్ చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమాన్ని ఐఎఫ్ కోఆర్డినేటర్ శ్రీజ్యోతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండలాలవారీగా ఏర్పాటుచేసిన నిపుణుల బృందాలు తరగతి గదుల్లో బోధన విధానాలు, విద్యార్థుల అభ్యాస స్థాయి, ఉపాధ్యాయుల హాజరు, శిక్షణా సామగ్రి వినియోగం, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించాయి. జిల్లా వ్యాప్తంగా 250కు పైగా పాఠశాలలు తనిఖీ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. చాలా పాఠశాలల్లో బోధనలో మెరుగుదల కనిపించినప్పటికీ, కొన్నింటిలో మౌలిక వసతుల లోపాలు, నేర్చుకునే ఫలితాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నట్లు బృందం గుర్తించింది.అవసరమైన చోట్ల పాఠశాలలకు తగిన సూచనలు జారీ చేసినట్లు శ్రీజ్యోతి వెల్లడించారు. విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఇటువంటి మానిటరింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# జాన్ మృతి పట్ల జిల్లా ఎస్పీ ప్రగాఢ సంతాపం



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 29 : బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో క్లాస్%-×ఒ% ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న టి. జాన్ (55) శుక్రవారం ఆకస్మిక గుండెపోటుతో మృతిచెందిన ఘటనపై జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. జాన్ కర్తవ్యనిష్ఠ, సేవాభావం పోలీసులు గుర్తుంచుకునే విశేషాలని ఎస్పీ పేర్కొన్నారు. జాన్ కుటుంబానికి ప్రతి విధంగానూ అండగా ఉంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి లభ్యమయ్యే అన్ని బెనిఫిట్స్‌ను వేగంగా అందించేలా సంబంధిత విభాగాలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. మరణించిన జాన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. శనివారం గుంటూరు బాజ్జి నగరంలోని వారి నివాసంలో ఉంచిన పార్థివ దేహాన్ని పోలీసులు సందర్శించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మిన్ ఆర్.ఐ. మౌలుద్దీన్ పోలీస్ శాఖ తరఫున పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పోలీస్ శాఖ అత్యవసర సహాయంగా జాన్ భార్య అంజమ్మకు రు.1 లక్ష నగదు అందజేసినట్లు అధికారులు తెలిపారు.

# దుర్గా రెడ్డి కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందించిన వేగేశన



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 29 : తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా పథకానికి సభ్యత్వం పొందిన కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామం కు చెందిన కోమట్ల దుర్గా రెడ్డి ప్రమాదవశాత్తు మృతి చెందగా, వారి కుటుంబానికి పార్టీ తరఫున రు.5 లక్షల ప్రమాద బీమా చెక్కును శనివారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం పట్ల అపారమైన నిబద్ధత కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనచరిత్ర మనది. కేవలం రూ.100 సభ్యత్వ రుసుముతో కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించే పార్టీ మరొకటి లేదు," అని పేర్కొన్నారు. అలాగే, టిడిపి కార్యకర్తలే పార్టీకి బలం, బలగమని, వారి కుటుంబాల సంక్షేమం చూసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు. దుర్గా రెడ్డి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# బంటుమిల్లిలో భారీ అయ్యప్పా పడి భజన.... వందలాదిగా హాజరైన అయ్యప్పా, భవాని, శివ స్వాములు

బంటుమిల్లి
మండల కేంద్రం బంటుమిల్లి టౌన్ లో శ్రీ అయ్యప్పా స్వామి దేవాలయం వద్ద శనివారం సాయంత్రం అయ్యప్పా పడి భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా గురు స్వాములు మలిశెట్టి నాగబాబు, బండ్రెడ్డి రామాంజనేయులు ఆధ్వర్యంలో అయ్యప్పా, గణపతి, కుమార స్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం ప్రాంతానికి చెందిన లంకే ముత్యాల రాజు స్వామి తన గానామృతంతో అందరిని అలరించేలా మధురమైన పాటలు పాడారు. అనంతరం అయ్యప్పా స్వామికి 18 రకాల పుష్పలతో అభిషేకం చేశారు. అనంతరం వివిధ రకాల హారతులు, పడి వెలిగింపు, సకల దీక్ష పరులకు బిక్ష ఏర్పాటు చేశారు. డిసెంబర్ 5 వ తేదీ నుంచి జనవరి 8 వ తేదీ వరకు 65 రోజులు అయ్యప్పా దేవాలయంలో సకల దీక్ష పరులకు సద్ది ( అన్నసమారాధన ) ఉంటుంది అని, గత 18 ఏళ్లుగా దాతల సహకారం, అయ్యప్పా స్వామి కరుణా వల్ల నిర్విఘ్నంగా జరుగుతున్న ఈ కార్యక్రమంకు ఇంకా ఎవరైనా దాతలు చందాలు యివ్వాలి అనుకుంటే అయ్యప్పా దేవాలయం కమిటీ సభ్యులను సంప్రదించాలి అని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో యిల్లూరి లీలా కృష్ణా, ఉల్లిపాయల శివయ్య, దేవత రంగనాయకులు గుప్తా, కంఠం నేని మురళి, మలపారజ గూడెం సీతా రామయ్య సిద్ధాంతి స్వామి, పెందుర్రు రాంబాబు, శివ ప్రసాద్ వక్కపాటి భవాని, దాసరి నాని, యర్రంశెట్టి నాని స్వాములు, భవానిలు, శివ స్వాములు పాల్గొన్నారు.......





# హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితుల స్మరణలో బాపట్లలో కొవ్వొత్తుల ర్యాలీ



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 29 : హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధితో అకాలమరణం చెందిన ప్రతి ఒక్కరి ఆత్మ శాంతి కోసం మనస్ఫూర్తిగా ప్రార్థించాలి, వారిని స్మరించుకోవడం సమాజం హృదయపూర్వక బాధ్యత అని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. విజయమ్మ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం బాపట్ల పట్టణంలో నిర్వహించిన జాగరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, వైద్య సిబ్బంది, పీఎస్‌కే నర్సింగ్ కాలేజీ విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ తెలిసో తెలియకో హెచ్ఐవి/ఎయిడ్స్ బారినపడి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మానసిక బలాన్ని అందించడం, అవసరమైన సందర్భాల్లో అండగా నిలవడం ప్రతి ఒక్కరి ధర్మమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు హెచ్ఐవి/ఎయిడ్స్ ప్రభావిత కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆశ్రయం, రక్షణ అందించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. కార్యక్రమంలో డీఐఓ రత్న మన్మోహన్, డాక్టర్ లలిత రాజేశ్వరి, డాక్టర్ బాల సుధా, డాక్టర్ మౌనిక, దిశా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం. చైతన్య కుమార్, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ పి. కిరణ్ కుమార్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీబీ సాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి పవిత్రోత్సవ మహోత్సవాల ఆహ్వాన పత్రిక అందుకున్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట**
తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు నిర్వహించనున్న వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను దేవస్థానం కమిటీ సభ్యులు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని వారి నివాసంలో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసి కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, బొల్లం పురుషోత్తం, ఇనపనూర్తి దాసు మరియు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).



**జగ్గయ్యపేట**
పెనుగంచిప్రోలు, శనివారం : విద్యార్థుల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ఏకమై సహాయ సహకారాలు అందించడం ఎంతో సంతోషకరమని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెనుగంచిప్రోలు లోని కె.వి.ఆర్. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1991 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో "%ఖీశీతీ ్ష్ఠవ ొబఎవత్ం%" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు గణిత, సాధారణ శాస్త్ర అభ్యసన సామగ్రిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదుగా పూర్వ విద్యార్థులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము చదివిన పాఠశాలలను మర్చిపోకుండా, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయం. ఇలాంటి ప్రయత్నాలు విద్యార్థుల్లో ఉత్తేజాన్ని పెంచి మంచి భవిష్యత్తు వైపు తీసుకెళ్తాయి" అని అన్నారు. నిర్వాహకుల్లో జె. సుధానంద్ మాట్లాడుతూ, "నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలకు సేవలు అందించేందుకు మా స్నేహబృందం కట్టుబడి ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ముందుకు సాగి మంచి స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌లో ఉన్న మిత్రులు అందరూ సహకరించారు" అని తెలిపారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయ ుడు జేడీఎస్ ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎస్పీఎం బాలికల హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎమ్ ముక్కా సత్యనారాయణ, నజీర్, కారుమంచి వెంకటనారాయణ, గింజుపల్లి రమేష్, పెద్ది అరుణ, యనమదల వాణి, దొప్పలపూడి గాంధీ, ఆళ్ళ వెంకటేశ్వర్లు, పులికొండ సాంబ, దివ్వెల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికునికి పదివేల రూపాయల యూనియన్ ఆర్థిక సహాయం

గుడివాడ : షేక్ అబ్దుల్ రహమాన్ కార్మిక నగర్ గుడివాడ నివాసి ఆటోనగర్లో టింకరింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తేనెల రాము అలియాస్ బుజ్జి అను కాంట్రాక్ట్ మేస్త్రి వద్ద లారీకి పనిచేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు అతని అరచేతి మధ్య వేలు కట్టవ్వగా ఆపరేషన్ చేయడం జరిగింది. ప్రమాదంలో గాయపడిన కార్మికునికి ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ కె. 403/డిసిఎల్/విజెఎ(శ్రామిక హక్కుల పోరాట సంఘం అనుబంధం ) ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో ఆ కార్మికునికి పదివేల రూపాయలయూనియన్ ఆర్థిక సహాయాన్ని ఈరోజు అనగా29-11-2025 న అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు టి. లక్ష్మణరావు అధ్యక్షులు అబ్దుల్ హమీద్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్ ఉపాధ్యక్షులు బొబ్బరపల్లి ఆంజనేయులు నాయకులు కల్వకుంట నాగరాజు మదిరి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.



# ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిజిఓ ప్రధాన లక్ష్యం..

### ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటయ- ఎన్‌జివో నేతలు డి.ఎస్.ఎన్.రెడ్డి, పి. రమేష్.

**జగ్గయ్యపేట :**
ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిజివో సంఘం ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సత్యనారాయణ రెడ్డి పి.రమేష్ లు తెలిపారు. జగ్గయపేట ఎన్జీఓ హోమ్ లో ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ జగ్గయ్యపేట యూనిట్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలితం గా గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చి ఒక విడత కరువు భత్యం మంజూరు చేయడంజరిగిందని, దీనితో పాటు 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలను ఉద్యోగులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్య సాధ్యాలను పరిశీలిస్తామని ప్రకటించడం హెల్త్ కార్డుల అమలుపై ఉన్న సమస్యలు పరిష్కారానికి దోహదపడుతాయని అన్నారు. డిఏ మంజూరుకు సంబంధించిన జీవో విడుదలలో ఏర్పడిన ఇబ్బందులు, గందరగోళాన్ని ఉద్యోగుల మనోభావాలను ముఖ్యమంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి 24 గంటలలో జివోను సవరించిన ఘనత ఎన్జీఓ సంఘానిదే అని అన్నారు సవరించిన ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగులు, సిపిఎస్ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఒకే షెడ్యూలు లో మూడు విడతలుగా డీఏ బకాయిలు విడుదల చేయటం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు స్వాంతన కలిగించిన్నట్లయిందన్నారు. 2018 జూలైలో మూడు డిఏ అరియర్స్ బిల్లు, 2019 జనవరిలో మూడు డిఏ అరియర్స్ బిల్లులు ట్రెజరీకి సమర్పించిన ఇంతవరకు చెల్లింపులు లేవని 2019 జూలైలో డిఏ అరియర్స్ బిల్లులు సమర్పించే అవకాశం ఇవ్వలేదన్నారు. 2020 నుండి 2023 వరకు డిఏ అరియర్స్ బిల్లులు అనగా 11 డిఏ అరియర్స్ బిల్లులు పెండిరగ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దయనీయ పరిస్థితి కల్పించిందన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఉద్యోగులకు తల్లి లాంటిదని, గత 74 సంవత్సరాలుగా ఉద్యోగులకు సేవలు అందిస్తున్న ఏపీ ఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి మరింత చురుకైన పాత్ర పోషించడానికి నాయకులందరు కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పి .రమేష్ మాట్లాడుతూ సభ్యత్వమనేది ఉద్యోగికి సంఘానికి మధ్య వారద లాంటిదని నాయకత్వానికి ఉత్తేజం నిపుతుందన్నారు. పిఆర్సి కమిటీ, బకాయిల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు మోషన్ ఇంక్రిమెంట్స్, 60 నుంచి 62 సంవత్సరాల ప్రభుత్వ రంగ సంస్థల గురుకుల పాఠశాలల పదవీ విరమణ పెంపు వంటి డిమాండ్లను సాధించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం పూర్తి స్థాయిలో ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. ఎన్‌జిజివో అసోసియేషన్ జగ్గయపేట తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఆరెపల్లి కుమార్ సహాధ్యక్షులుగా బి.వెంకట్రావు ఉపాధ్యక్షులుగా ఎం.విజయ వర్ధన్ బి.పుల్లారావు పి.ధనుంజయ్ కార్యదర్శి గా టి.బాబూరావు సంయుక్త కార్యదర్శులు గా ఎం.వామన నాయక్ కె.అశ్విని ప్రసాద్ ఎస్ కె మహబూబ్ సుభాని మహిళా సంయుక్త కార్యదర్శి గా బి.ఉషారాణి కోశాధికారి గా వి.శివ కోటేశ్వరావు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణ సహాయ ఎన్నికల అధికారి నజీరుద్దీన్ లు ప్రకటించారు .సమావేశంలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సహా అధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబు ఆర్ శ్రీనివాసరావు కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు కె.శివారెడ్డి వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలిచిన ఆపద్బాందవం



నందిగామ :ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం పై ఎలాంటి రాజీ పడకుండా పనిచేస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నియోజవర్గ పరిధిలోని గ్రామాలలో సీఎం సహాయ నిధి ద్వారా 67 మంది లబ్ధిదారులకు రూ. 34,34,792 విలువైన చెక్కులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం నందిగామలో అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేదలు, వృద్ధులు, వికలాంగులు, సామాన్య ప్రజలు తమ అవసరాలకు ఈ సహాయం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. "ప్రభుత్వం పేదల పక్షానే నిలుస్తుంది. ఆర్థిక కష్టాలు ఉన్నా, అర్హత కలిగిన కుటుంబానికి సీఎం సహాయ నిధి చేరేలా చూస్తాం" అని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు, సహకార సంఘాల చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో కొత్తగా నాలుగు రోడ్లు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు దూసుకెళ్లొచ్చు.. ఆ ప్రాంతానికి మహర్దశ

విశాఖపట్నం: విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ఏడు కీలక రహదారులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించడంతో, ఈ ప్రాజెక్టులను త్వరగా అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. అటవీ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. టీడీఆర్‌ల ప్రక్రియను వేగవంతం చేస్తూ, విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.విశాఖపట్నం నుంచి భోగాపురం విమానాశ్రయానికి వెళ్లేందుకు ఏడు కీలక రహదారులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామన్నారు వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారని.. వీలైనంత త్వరగా వాటిని అందుబాటులోకి తేవడమే తమ ప్రథమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం అందరి దృష్టి ఈ రహదారుల నిర్మాణంపైననే ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వీటి గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. ఈ రహదారులను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ ప్రాజెక్టులను వ్యూహాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేలోపే.. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. నేరెళ్లవలస-తాళ్లవలస, వేపగుంట-పినగాడి, అడవివరం-శొంఠ్యాం, బోయపాలెం-కాపులుప్పాడ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని విమానాశ్రయ అధికారులు సూచించారని పేపర్కొన్నారు. అడవివరం-శొంఠ్యాం రోడ్డు నిర్మాణంలో అటవీశాఖకు చెందిన భూములున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతారు. గుత్తేదారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే, జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోడ్డు పనులను పర్యవేక్షించడానికి ఒక ఏఈని బాధ్యుడిగా నియమిస్తారు. టీడీఆర్‌లను అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుంది.విశాఖపట్నం చుట్టుపక్కల 8 జిల్లాలను అభివృద్ధి చేయడానికి విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఈ అథారిటీకి డిప్యూటీ సీఈవోగా వ్యవహరిస్తారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోనే ఈ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తా. కేంద్రం నుంచి వచ్చే నిధులతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. ఈ అభివృద్ధిలో భాగంగా, ఎంఐజీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన 48 గంటల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ప్లాట్‌ను అప్పగించేలా చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం తాత్కాలికంగా వీఎంఆర్‌డీఏలో రిజిస్ట్రేషన్ డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నారు.సవరించిన మాస్టర్‌ప్లాన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే 3,500 అభ్యర్థనలపై నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాలను వచ్చే నెల మొదటి వారంలో సాంకేతిక కమిటీకి అందజేస్తారు. ఆ కమిటీ పరిశీలించి, ఆమోదించిన వాటిపై మళ్లీ ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తారు. అలాగే, ఈ నెల 29న జరిగే బోర్డు సమావేశంలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ ప్రాజెక్టులలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టేవి కూడా ఉన్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చే ఏడాదికి అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. ఆలోగా విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రహదారుల్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

## దేశంలో అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్..

### సరికొత్త థ్రిల్, ప్రజలు రెడీగా ఉండండి




అమరావతి : విశాఖపట్నం కైలాసగిరిపై నిర్మించిన 50 మీటర్ల పొడవైన గాజు వంతెన డిసెంబర్ 1న ప్రారంభం కానుంది. రూ.7 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఈ వంతెన, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. రాత్రివేళల్లో విద్యుత్ దీపాలతో మెరిసిపోయే ఈ బ్రిడ్జి, గంటకు 250 కి.మీ. వేగంతో గాలులను తట్టుకోగలదు. భద్రతా కారణాల దృష్ట్యా ఒకేసారి 40 మందికి అనుమతి.విశాఖపట్నం కైలాసగిరిపై నిర్మించిన గ్లాస్ బ్రిడ్జి (గాజు వంతెన) ఎట్టకేలకు ప్రారంభంకానుంది. డిసెంబరు 1న ఈ బ్రిడ్జిని ప్రారంభించనున్నారు.. ఆ రోజు నుంచే ప్రజలకు అందుబాటులోకి రానుంది. డిసెంబర్ 1న ఎంపీ ఎం శ్రీభరత్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వంతెనను ప్రారంభించనున్నారని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ తెలిపారు. వీఎంఆర్‌డీఏ, ఆర్‌జే అడ్వెంచర్స్ సంస్థ సంయుక్తంగా రూ.7 కోట్లతో ఈ వంతెనను నిర్మించాయి. ఇది పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది.ఇప్పటివరకు కేరళలోని 40 మీటర్ల గాజు వంతెన పొడవైనదిగా ఉండేది. అయితే, కైలాసగిరి గాజు వంతెన దానిని అధిగమించింది. రాత్రివేళల్లో త్రివర్ణ రంగులతో కూడిన విద్యుత్తు కాంతులతో ఈ వంతెన మెరిసిపోతుంది. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, పలుమార్లు పరిశీలించి, మార్పులు చేసిన తర్వాతే దీనిని ప్రారంభిస్తున్నారు. బ్రిడ్జిపైకి ప్రవేశ రుసుము ఇంకా ఖరారు కాలేదు. ఉన్నతాధికారులు, నిర్వాహకులతో చర్చించి ఈ రుసుమును నిర్ణయిస్తారు. ఈ గాజు వంతెన పర్యాటకులకు ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుందని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ తెలిపారు.ఈ గ్లాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజుతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం చేశారు. ఈ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేశారు. ఈ బ్రిడ్జి పొడవు 50 మీటర్లు కాగా.. ఒకేసారి 500 టన్నుల భారం మోస్తుంది. గంటకు 250 కి.మీ. వేగంతో గాలులు వీచినా తట్టుకోగలిగేలా నిర్మాణం చేశారు. ఒకేసారి ఈ బ్రిడ్జిపైకి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చు. విశాఖపట్నంవాసులకు, నగరానికి వచ్చే పర్యాటకులకు ఈ గ్లాస్ బ్రిడ్జి సరికొత్త థ్రిల్ అందించనుంది వాస్తవానికి ఈ బ్రిడ్జిపైన ఒకేసారి 100 మంది నిలబడే సామర్థ్యం ఉంది. కానీ భద్రత దృష్ట్యా కేవలం 40 మందికి మాత్రమే అనుమతి ఇస్తారు. ఈ బ్రిడ్జిపైకి ఎక్కి చూస్తే ఆ చుట్టూ ఎత్తయిన కొండలు, కింది భాగంలో లోయ, దూరంగా సముద్రం కనిపిస్తుంది. ఈ బ్రిడ్జిపై నుంచి చూస్తే గాల్లో తేలియాడుతున్నట్లుగా.. అదేదో కొత్త లోకంలో విహరిస్తున్న భావన కలుగుతుంది అంటున్నారు.

## విశాఖ గూగుల్ డేటా సెంటర్‌కు ఆ భూములు కేటాయింపు..

అమరావతి : విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూముల కేటాయింపు వేగవంతం చేసింది. సింహాచలం ఆలయానికి చెందిన 256.47 ఎకరాలను కేటాయించాలని యోచిస్తోంది. ప్రత్యామ్నాయంగా గాజువాక సమీపంలో 600 ఎకరాలు ఇవ్వాలా లేక నేరుగా లీజుకు ఇవ్వాలా అనే దానిపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ ప్రతిపాదన దేవాదాయశాఖ పరిశీలనలో ఉంది. త్వరలోనే ఈ అంశంపై క్లారిటీ రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం గూగుల్ డేడా సెంటర్‌కు భూముల కేటాయింపు పనుల్లో వేగం పెంచింది. తాజాగా విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం సింహాచలం ఆలయానికి చెందిన భూములను ప్రభుత్వం తీసుకోవాలని భావిస్తోంది. ఈ మేరకు మధురవాడలోని 106.47 ఎకరాలు (సర్వే నంబరు 420, 424), అడవివరం దగ్గర 150 ఎకరాలు, మొత్తం 256.47 ఎకరాలను ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రతిపాదన ప్రస్తుతం దేవాదాయశాఖ ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది.గతంలో విశాఖపట్నం బస్టాండ్‌కు దగ్గరలో ఉన్న సెంట్రల్ జైలును 2002లో అడవివరం వద్దకు తరలించారు. అప్పుడు సింహాచలం ఆలయానికి చెందిన 100 ఎకరాలను దీని కోసం తీసుకున్నారు. దానికి బదులుగా, మధురవాడలో 106.47 ఎకరాలను ఆలయానికి కేటాయించారు. ఇప్పుడు ఆ ప్రాంతం ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతోంది. ఈ భూమిని ఏపీఐఐసీకి అప్పగించి, దాని ద్వారా గూగుల్ డేటా సెంటర్‌కు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు అడవివరం దగ్గర సెంట్రల్ జైలుకు దగ్గరలో ఉన్న 150 ఎకరాలను కూడా గూగుల్ డేటా సెంటర్ కోసం ఇవ్వాలని ప్రభుత్వం అడుగుతోంది. ఈ భూములు సింహాచలం నుంచి హనుమంతవాక దగ్గర ఉన్నాయి. ఈ మేరకు భూసేరణ కోసం ఫైల్‌ను కలెక్టర్‌కు పంపారు. దేవాదాయశాఖ ఈ ప్రతిపాదనల్ని పరిశీలించి త్వరలోనే ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.సింహాచలం ఆలయానికి చెందిన 256.47 ఎకరాలను గూగుల్ డేటా సెంటర్ కోసం తీసుకోవాలని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈ భూమికి బదులుగా, గాజువాక దగ్గరలో ఉన్న పెదగంట్యాడ, మునగాడ పరిధిలో సుమారు 600 ఎకరాలను కేటాయించాలని రెవెన్యూ అధికారులు ఒక ప్రతిపాదన చేశారు. అయితే, ఈ 600 ఎకరాల్లో ఎక్కువ భాగం కొండ ప్రాంతం కావడంతో, అధికారులు ఇప్పుడు ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. మరోవైపు, ప్రత్యామ్నాయ భూములు ఇవ్వకుండా, నేరుగా సింహాచలం ఆలయానికి చెందిన 256.47 ఎకరాల భూమిని లీజుకు ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.ఈ పద్ధతి వల్ల భూములు ఆలయం పేరు మీదే ఉంటాయి.

## విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీకి ముహూర్తం ఫిక్స్.. ఆ రోజు నుంచే పంపిణీ






అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు.. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి.. 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్లు అందించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. వచ్చే విద్యా సంవత్సరంలో సకాలంలో విద్యార్థులకు ఈ కిట్లను అందించేందుకు నవంబర్ నుంచే ప్రణాళికలు మొదలుపెట్టింది. డిసెంబర్‌లో టెండర్లు పిలిచి, జనవరిలో వాటిని ఖరారు చేయనున్నారు. ఫిబ్రవరిలో నాణ్యత పరిశీలన, మేలో జిల్లాలకు, మండలాలకు చేరవేసి, జూన్ 12న విద్యార్థులకు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్లు అందిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ కిట్లలో క్లాస్ బుక్స్, 2 జతల యూనిఫాంలు, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్టు, నోట్‌బుక్‌లు ఉంటాయి. వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఈ కిట్లను సకాలంలో విద్యార్థులకు అందజేయడానికి ప్రభుత్వం ఇప్పటి నుంచే ప్రణాళికలు రెడీ చేస్తోంది. దీనిలో భాగంగా సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు ప్రభుత్వం ఒక టైంలైన్‌ను నిర్దేశించింది.కిట్ల పంపిణీలో భాగంగా నవంబరులో అనుమతులు, కమిటీ ఏర్పాటు చేయాలని.. ఆ తర్వాత డిసెంబరులో టెండర్ల ప్రకటన ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. అలానే జనవరిలో టెండర్లను ఖరారు చేయాలని.. ఫిబ్రవరిలో వాటి నాణ్యతను పరిశీలించాలని సూచించింది. ఆ తర్వాత మే నెలలో కిట్లను జిల్లాలకు, మండలాలకు చేర్చాలని.. అనంతరం జూన్‌లో పాఠశాలలకు సరఫరా చేయాలని తెలిపింది. ఎట్టి పరిస్థితుల్లో జూన్ 12న విద్యార్థులకు ఈ కిట్లు అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ కిట్ల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికను రూపొందించింది. పరిపాలన, ఆర్థిక అనుమతులు, టెక్నికల్, ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు వంటి పనులను నవంబర్ నెలలోనే పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ తర్వాత డిసెంబరు తొలి వారంలో టెండర్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేయాలని.. రెండో వారంలో టెండర్లకు సంబంధించిన ప్రకటన విడుదల చేయాలని సూచించింది. జనవరి చివరి వారంలో టెండర్లను ఖరారు చేయాలని తెలిపింది. ఫిబ్రవరి రెండో వారంలో మూడు దశల్లో నమూనాల నాణ్యతను, నిర్ధారణను చేపట్టాలని పేర్కొంది.ఈ కిట్లను పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు అందించడం కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన షెడ్యూల్‌ను అనుసరిస్తోంది. మే నెలలో జిల్లా, మండల స్టాక్ పాయింట్లకు కిట్లకు సంబంధించిన సామాగ్రిని చేర్చాలని, నాలుగో వారంలో మండల స్టాక్ పాయింట్లలో కిట్ల తయారీని పూర్తి చేయాలని సూచించింది. జూన్ మొదటి వారంలో మండలాల నుంచి పాఠశాలలకు సరఫరా చేసి, జూన్ 12న విద్యార్థులకు ఈ కిట్లను అందజేయాలని ఆదేశించింది. ఈ కిట్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులు ఉండేలా ప్రభుత్వం జాగ్రత్త తీసుకుంటోంది.

## శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం.. ఈ-డిప్ కోసం భారీగా రిజిస్ట్రేషన్లు.. ఒక్క రోజులోనే ఇన్ని లక్షల మంది

అమరావతి : తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు రికార్డు స్థాయిలో భక్తుల నమోదు చేసుకున్నారు. మొదటి మూడు రోజుల దర్శనాలకు సంబంధించి లక్షల మంది భక్తులు ఈ-డిప్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. కేవలం ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన వారికే తొలి మూడు రోజులు దర్శనం కోసం అవకాశం కల్పిస్తారు. మిగిలిన ఏడు రోజులు టోకెన్లు లేని వారికి కూడా అవకాశం కల్పించనున్నారు. డిసెంబర్ 2న ఈ డిప్‌లో టోకెన్లు పొందిన వారి మొబైల్‌కు సమాచారం అందిస్తారు.వైకుంఠ ద్వార దర్శనానికి ఎంత డిమాండ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ సంవత్సరం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం భక్తులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అలానే మొదటి మూడు రోజుల దర్శనాలకు సంబంధించిన ఆన్‌లైన్ ఈ-డిప్‌లో రికార్డు స్థాయిలో భక్తులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. తితిదే వెబ్‌సైట్, మొబైల్ యాప్, ఏపీ గవర్నమెంట్ వాట్సప్ బాట్ ద్వారా మొత్తం 17,40,686 మంది భక్తులు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్నారు.వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి మొదటి మూడు రోజులకు (డిసెంబర్ 30, 31, జనవరి 1) మొత్తం 1,76,000 టోకెన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులకు డిసెంబర్ 2న ఫోన్ ద్వారా మెసేజ్ పంపిస్తారు. మొదటి మూడు రోజులు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన వారిని మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతిస్తారు. మిగిలిన 7 రోజులు టోకెన్లు లేని భక్తులకు కూడా దర్శనం కల్పించనున్నారు.గురువారం ఉదయం 10 గంటల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు.. ఏపీ గవర్నమెంట్ వాట్సప్ బాట్‌లో 1,07,428 మంది భక్తులు, టీటీడీ వెబ్‌సైట్లో 6,71,651 మంది, టీటీడీ మొబైల్ యాప్‌లో 9,61,607 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తితిదే ఐటీ డీజీఎం వెంకటేశ్వరనాయుడు తెలిపారు. మొత్తం 17,40,686 మంది భక్తులు పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన వెల్లడించారు.వైకుంఠ ద్వార దర్శనం మొదటి మూడు రోజులకు సంబంధించి, డిసెంబర్ 30వ తేదీకి 57 వేలు, 31వ తేదీకి 64 వేలు, జనవరి 1వ తేదీకి 55 వేల టోకెన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ-డిప్‌లో టోకెన్లు పొందాలనుకునే భక్తులు డిసెంబర్ 1వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులకు డిసెంబర్ 2న ఫోన్ ద్వారా సందేశం పంపిస్తారు. మొదటి మూడు రోజులు టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతిస్తారు. ఆ తర్వాత చివరి ఏడు రోజులు, టోకెన్లు లేని భక్తులకు కూడా వైకుంఠద్వార దర్శనాన్ని కల్పించనున్నారు.వీటితో పాటు




శ్రీవాణి దర్శన టికెట్లు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాల టికెట్లను కూడా అందుబాటులో ఉంచనున్నారు. డిసెంబర్ 5న వీటిని విడుదల చేస్తారు. వీటి కోసం భక్తులు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in, ద్వారా లాగిన్ అయ్యి బుక్ చేసుకోవచ్చు. అలానే టీటీడీ యాప్, ఏపీ గవర్నమెంట్ వాట్సప్ నంబరు 9552300009లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. వీటి ద్వారా భక్తులు సులభంగా దర్శన టికెట్లు పొంది.. తిరుమల శ్రీవారిని దర్శించుకోవచ్చు.

## జాతీయ రహదారిపై ఆ రైల్వే గేటు మూసివేత.. వాహనదారులకు అలర్ట్, ట్రాఫిక్ మళ్లింపు




అమరావతి : పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో డిసెంబర్ 1 నుండి 20 వరకు 165 జాతీయ రహదారిపై రైల్వే గేటు మూసివేత. రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల్లో భాగంగా ఏడో నంబర్ పిల్లర్ నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గాలను అధికారులు సూచిస్తున్నారు. బరువు పరీక్షలు విజయవంతం కావడంతో పైల్ క్యాప్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. మరిన్ని పనుల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు కొనసాగనుంది.పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో డిసెంబర్ 1 నుండి 20వ తేదీ వరకు 165 జాతీయ రహదారిపై రైల్వే గేటును మూసివేయనున్నారు. ఉండిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల్లో భాగంగా ఏడో నంబర్ పిల్లర్ నిర్మాణాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అధికారులు సూచిస్తున్నారు.' నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఉండి నుంచి ఆకివీడు మీదుగా కైకలూరు, గుడివాడ, విజయవాడ వెళ్లే వాహనాలు ఉండి, పాములపర్రు, పెదకాపవరం, గుమ్ములూరు, ఆకివీడు మీదుగా వెళ్లాలి' అని సూచించారు.అలాగే 'గుడివాడ, ఏలూరు, కైకలూరు, ఆకివీడు నుంచి భీమవరం వెళ్లే వాహనాలు ఆకివీడులో అయిభీమవరం రహదారిపై జువ్వలపాలెం, కాళ్ల, పెదఅమిరంల మీదుగా భీమవరం చేరుకోవాలి' అని అధికారులు తెలిపారు. 'ఆకివీడు నుంచి చెరుకువాడ, కలిసిపూడి, ఉండి పెదపుల్లేరు వంతెన మీదుగా పెదపుల్లేరు, చినపుల్లేరు, సీసలి, జక్కరంల మీదుగా భీమవరం వెళ్లాలి' అని సూచిస్తూ, మళ్లింపు మార్గాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ తాత్కాలిక మూసివేత వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురికాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.ఏడో నంబర్ పిల్లర్ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి నిర్వహించిన బరువు పరీక్షలు విజయవంతమయ్యాయి. రైల్వే, ఐపీఆర్‌సీఎల్ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగిన ఈ పరీక్షల్లో వంతెన డిజైన్ ప్రకారం 340 టన్నుల బరువున్న వాహనాలు వెళ్తాయని మొదట అంచనా వేశారు. అయితే, 510 టన్నుల వరకు బరువున్న వాహనాలు వెళ్లినా పునాదులు తట్టుకుంటాయా లేదా అనే దానిపై ఈ పరీక్షలు జరిగాయి. పరీక్షలు సత్ఫలితాలనిచ్చాయని అధికారులు తెలిపారు.ఈ పరీక్షల ఫలితాల పూర్తి కావడంతో ఏడో నంబర్ పిల్లర్ పునాదులపై పైల్ క్యాప్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఉండి వైపు రైల్వే ట్రాక్‌కు దగ్గరగా జాతీయ రహదారిని సగం వరకు తవ్వనున్నారు. ఈ నిర్మాణ పనులకు అవసరమైన ఇనుము, ఇతర సామగ్రిని ఇప్పటికే ఆ ప్రాంతానికి తరలించారు. మరోవైపు, 9, 10 పిల్లర్లపై శ్లాబ్ నిర్మాణ పనులు శనివారం నుంచి మొదలుకానున్నాయి. ఈ పనుల వల్ల రహదారిపై ట్రాఫిక్‌ను ఎక్కువ రోజులు మళ్లించాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు.

# కర్నూలు జిల్లాలో మరో ఘోర ప్రమాదం.. ఐదుగురు మృతి !




అమరావతి :తెలుగు రాష్ట్రాల్లో వరుస రోడ్డు ప్రమాదాలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల వరుసగా బస్సు ప్రమాద ఘటనల్లో ప్రజలు మృతి చెందిన విషయం తీవ్రంగా కలిచివేస్తుంది. ఈ తరుణంలోనే కర్నూలు జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో చిన్నారులతో సహా ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరికొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన ఏపీ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.కాగా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రధాన రహదారిపై వేగంగా ప్రయాణిస్తున్న రెండు కార్లు అదుపు తప్పి ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా ఈ విషాదం జరిగినట్టు వాపోతున్నారు. అయితే మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. చనిపోయిన వారంతా కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహొసల్లి గ్రామానికి చెందిన వారుగా వెల్లడించారు. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. దీంతో ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఇటీవలే కర్నూలు జిల్లాలోనే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమై ఏకంగా 19 మంది మరణించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరు వద్ద జాతీయ రహదారి 44పై అగ్నిప్రమాదానికి గురైంది. మోటార్ సైకిల్ ను ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో మంటలు చెలరేగి ఈ ప్రమాదం సంభవించింది. ఆ ప్రమాదం మరువక ముందే ఇప్పుడు అదే కర్నూలు జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం సర్వత్రా విషాదం నింపుతోంది.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని పరిస్థితి అత్యంత విషమం!



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్పీ) అధ్యక్షురాలు 80 ఏళ్ల ఖలీదా జియా ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఆమె అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రిలో చేరారు. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత ఆమె ఈ సంవత్సరమే బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చారు. ఖలీదా జియా త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేయాలని బీఎన్పీ పార్టీ శుక్రవారం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.ఢాకాలో విలేకరులతో బీఎన్‌పీ ప్రధాన కార్యదర్శి మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంఘీర్ మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత ఆరోగ్య పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని, వైద్యులు నిరంతరం ఆమెను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. “మీ అందరికీ తెలుసు, మా నాయకురాలు బేగం ఖలీదా జియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆమె పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని గత రాత్రి వైద్యులు తెలిపారు” అని ఆయన అన్నారు.నవంబర్ 23 రాత్రి ఖలీదా జియాకు గుండె, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించిన మెడికల్ బోర్డు సలహా మేరకు ఆమెను ఢాకాలోని ఒక ఆసుపత్రిలో చేర్చారు. ఆమె ప్రస్తుతం న్యుమోనియాతో కూడా బాధపడుతున్నారు. ఆసుపత్రిలోని కొరోనరీ కేర్ యూనిట్‌లో విదేశీ, స్థానిక నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు.ఖలీదా జియా 2025 మే నెలలో లండన్‌లో4 నెలల పాటు వైద్య చికిత్స తీసుకున్న తర్వాత ఢాకాకు తిరిగి వచ్చారు. ఆ సమయంలో ఆమె తిరిగి రావడం “దేశంలో ప్రజాస్వామ్య మార్పు ప్రక్రియకు చాలా ముఖ్యమైనది” అని బీఎన్‌పీ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఖలీదా జియాకు 2018 అక్టోబర్ 29న జియా చారిటబుల్ ట్రస్ట్ అవినీతి కేసులో 7 సంవత్సరాల జైలు శిక్ష , 10 లక్షల టాకాల జరిమానా విధించబడింది. ఆమెను పాత ఢాకా సెంట్రల్ జైలులో ఉంచారు. అయితే 2024 ఆగస్టు 5న విద్యార్థి నేతృత్వంలోని ప్రజా ఉద్యమం కారణంగా షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత ఆమె విడుదలయ్యారు. ఆ తర్వాత కోర్టు కూడా ఆమెకు విధించిన శిక్షలను రద్దు చేసింది.ఇదిలా ఉండగా.. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారిక్ రెహ్మాన్ (ఖలీదా జియా కుమారుడు) స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశంపై కూడా చర్చ ఊపందుకుంది. ప్రధాన కేసుల్లో ఆయన నిర్దోషిగా విడుదలైన తర్వాత ఆయనకు చట్టపరమైన అడ్డంకులు దాదాపుగా తొలగిపోయాయి. డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికల కార్యక్రమం ప్రకటించిన వెంటనే ఆయన స్వదేశానికి తిరిగి రావచ్చని స్థానిక మీడియా నివేదికలు సూచిస్తున్నాయి.

# సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించే సింబల్స్ ఇవే..!




హైదరాబాద్: తెలంగాణలోని పల్లెల్లో పొలిటికల్ హీట్ రాజుకుంది. పంచాయతీ ఎన్నికల సంగ్రామం త్వరలోనే జరగనున్న నేపథ్యంలో మరోసారి రాష్ట్రానికి రాజకీయ రంగు అలుముకుంది. అయితే పంచాయతీ ఎన్నికలు పార్టీలకతీతంగా నిర్వహిస్తారన్న విషయం తెలిసిందే. గెలుపొందిన అభ్యర్థులు వారి నిర్ణయం ప్రకారం ఆయా పార్టీలకు మద్దతు తెలుపుతారు. అందుకే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ గుర్తులు ఉండవు. ఈ క్రమంలోనే వారికి ప్రత్యేకంగా ‘ఫ్రీ సింబల్స్’ను రాష్ట్ర ఎన్నికల సంఘం (%ూజుజ%) కేటాయిస్తుంది.కాగా నామినేషన్ పత్రాల ఆధారంగా రిటర్నింగ్ అధికారి అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షరమాల క్రమంలో వరుసగా ఒక జాబితా రూపొందిస్తారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన క్రమనికి ఇందుకు సంబంధం ఉండదు. అభ్యర్థి పేరులోని మొదటి అక్షరంనే పరిగణలోకి తీసుకుంటారు కానీ ఇంటిపేరు ఆధారంగా ఎలాంటి ప్రాధాన్యత ఉండదు.అయితే ఒకే పేరుతో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పోటీ చేస్తే మాత్రం ముందుగా ఇంటిపేరు మొదటి అక్షరం ఆధారంగా వారి క్రమాన్ని నిర్ణయిస్తారు. అంతకంటే ఎక్కువ పేర్లు ఒకేలా ఉంటే.. అభ్యర్థుల వృత్తి, నివాసం వంటి వివరాలతో ప్రత్యేక జాబితా తయారు చేస్తారు. ఇందులో గౌరవపదవులు, డిగ్రీలు పరిగణనలోకి తీసుకోరు.అయితే సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో మొదటి స్థానంలో ఉన్న వ్యక్తికి ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితాలోని మొదటి గుర్తు, రెండవ అభ్యర్థికి రెండో గుర్తు ఇలా వరుసగా చిహ్నాలు కేటాయిస్తారు. వార్డు సభ్యుల జాబితాకు కూడా అదే విధానం అమలు చేస్తారు.ఉంగరం, కత్తెర, క్రికెట్ బ్యాట్, ఫుట్‌బాల్, లేడీ పర్స్, టీవీ రిమోట్, టూత్‌పేస్ట్, స్పానర్, చెత్తడబ్బా, బ్లాక్‌బోర్డు, బెండకాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ గ్లాస్, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, బ్యాట్స్‌మన్, తెరచాపతో పడవ, బిస్కెట్, వేణువు, చైన్, చెప్పులు, గాలిబుడగ, క్రికెట్ స్టంప్స్.ఈ చిహ్నాలు పూర్తిగా ఫ్రీ సింబల్స్ కావడంతో రాష్ట్రంలోని ఏ అభ్యర్థికైనా వర్ణక్రమ జాబితా ఆధారంగా కేటాయిస్తారు. అంతే కాకుండా వీటితో పాటు “నోటా” )కి కూడా స్థానం ఉంటుంది.మరోవైపు ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా నేటితో ( నవంబర్ 29, 2025 ) మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. మొత్తంగా పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తికానున్నాయి. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న జరగనుండగా.. ఉదయం నుంచే ఓటింగ్ ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం తర్వాత లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. ఫలితాల అనంతరం ఉప సర్పంచి ఎన్నిక కూడా అదే రోజు పూర్తి చేయనున్నారు.

# ఆ విషయంలో చంద్రబాబుకు పోటీగా రేవంత్ రెడ్డి.. తగ్గట్లేదుగా!

అమరావతి : ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సదస్సులు నిర్వహించారు. సిఐఐ సమ్మిట్ ను ఏపీ సీఎం చంద్రబాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించారు. మొత్తం 13లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు చంద్రబాబు వెల్లడించారు. ఏపీలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ఘనంగా నిర్వహించడానికి ముందు నుంచి ప్లాన్ చేసుకున్న చంద్రబాబు అందుకు తగినట్టుగా ఘనంగా ఏర్పాట్లు చేయించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరగనున్న నేపథ్యంలో చంద్రబాబుతో పోటీపడి రేవంత్ రెడ్డి దీనిని ఘనంగా నిర్వహించడానికి ఫోకస్ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 నిర్వహణకు సన్నాహాలు చేస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్పేట లోని ఫ్యూచర్ సిటీ లో వచ్చే నెల 8, 9 తేదీలలో ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించనుంది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో జరిగే ఈ కార్యక్రమం కోసం యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు. ఈ సదస్సును విజయవంతం చేయడానికి వివిధ శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించి అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యల పైన కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఇక సదస్సు జరిగే




రెండు రోజులపాటు ఇంటర్నెట్ సేవలు అందించడానికి టీ ఫైబర్ ఆధ్వర్యంలో పది గిగా బైట్స్ ఫర్ సెకండ్ వేగంతో ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉంటాయి.దీని ద్వారా సుమారు పదివేల మందికి ఉచిత వైఫై లభిస్తుంది. అతిథుల సౌకర్యం కోసం సమీపంలోనే మూడు హెలిప్యాడ్ లను నిర్మించారు. ఇక రహదారుల పనులను మరమ్మతులు చేయడంతో పాటు, సదస్సు పరిసరాలలో కొత్త రోడ్లను ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 4, 5తేదీలలో దీనికి సంబంధించి డ్రై రన్ కూడా నిర్వహిస్తారు. ఇది అచ్చం సదస్సు జరిగే తీరుకు రిహార్సల్ అని చెప్పవచ్చు. దీనిని బట్టి ఏదైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటారు.ఈ సదస్సు నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నారు. వైద్య సేవల విషయంలోను ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాహనాల పార్కింగ్ కు ఆరు స్థలాలను ఎంపిక చేసి ఎవరికి వారికి విడివిడిగా కేటాయించనున్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, ప్రత్యేక జనరేటర్ లను కూడా ఏర్పాటు చేశారు. సదస్సులో రెండువేల మంది అతిథులు కూర్చోవడానికి, మీడియాకు ఏర్పాట్లు చేశారు. వివిధ రంగాలకు సంబంధించి 45 స్టాల్స్ ను ప్రాంగణం వద్ద ఏర్పాటు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా వేదికలను ఏర్పాటు చేశారు. సుమారు 3,000 మంది దేశ విదేశీ అతిథులు ఈ సదస్సుకు హాజరు అవుతారని ఒక అంచనా స్టార్ హెూటల్ నుంచి ఆహారాన్ని అందించనున్నారు మూడు భజన కేంద్రాలను ఏర్పాటుచేసి వాటిలో వీవీఐపీలకు ఒకటి మిగిలిన రెండు అతిథులకు కేటాయించారు. ప్రాంగణ సుందరీ కరణ పనులు హెచ్ఎండిఏ, పారిశుధ్య పరిరక్షణ బాధ్యత మున్సిపాలిటీ చూడనుంది. ఏపీ కంటే బాగా ఈ సమ్మిట్ ను నిర్వహించాలని రేవంత్ భావిస్తున్నారు.

# ఏపీలో వారందరికీ కొత్త పెన్షన్ల మంజూరు - అమలు, పంపిణీ ముహూర్తం..!

అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కొత్త పెన్షన్లు మంజూరు పై నిర్ణయం తీసుకుంది. పెండింగ్ లో ఉన్న వారికి కొత్తగా పెన్షన్ల కు ఆమోదం తెలిపింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఈ కొత్త పెన్షన్లను పంపిణీ చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏలూరు జిల్లా గోపాల పురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ ప్రారంభించనున్నారు. ఈ నెల పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ 2,738.71 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఇదే సమయంలో పెన్షన్ల పంపిణీ గురించి సచివాలయ సిబ్బందికి మార్గదర్శకాలు జారీ అయ్యాయి.ఏపీ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ 4 వేలు పెన్షన్ అందిస్తోంది. కాగా.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద 8,190 మంది లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసినట్లు గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఇందుకోసం రూ.3.28 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పథకం కోసం నవంబరు నెలలో 63,25,999 మంది లబ్ధిదారులకు రూ.2,738.71 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రూ.21,280 కోట్లు పెన్షన్ల కింద లబ్ధిదారులకు అందజేశామన్నారు. డిసెంబరు ఒకటిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం, గోపాలపురం గ్రామ సచివాలయ పరిధిలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గని లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేస్తారని తెలిపారు.ఇక.. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పెన్షన్‌దారులకు ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు. పెన్షన్ల పంపిణీ విషయంలో క్షేత్ర స్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. అనర్హులను గుర్తించారు. వీరి విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. గతంలో దివ్యాంగుల కేటగిరీలో బోగస్ సదరం ధ్రువీక రణ పత్రాలు కోకొల్లలుగా జారీ అయ్యాయి. కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరుకు ముందే వాటిని రీ అసెస్‌మెంట్ ప్రక్రియను చేపట్టింది. కొత్త దరఖాస్తు దారుల నుంచి వచ్చిన అప్లికేషన్లను పరిశీలన చేసిన సిబ్బంది అధికారులకు నివేదిక ఇచ్చారు. కొత్తవి



మంజూరు గురించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తోంది. అర్హులను గుర్తించి నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా తాజాగా 8,190 మందికి డిసెంబర్ 1 నుంచి కొత్త పెన్షన్లు పంపిణీ చేయనున్నారు.

# సజ్జల విషయంలో మారిన జగన్ నిర్ణయం..!

అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి నేతలు స్థానిక ఎన్నికల దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పంచాయితీల విలీనం.. జిల్లాల పునర్విభజన వంటి అంశాల పై నిర్ణయాలు తీసుకుంటున్నారు. పాలనా పరంగానూ నిర్ణయాల వేగం పెంచారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ అప్రమత్తం అయ్యారు. పార్టీలో కీలక నియామకాల పైన కసరత్తు చేస్తున్నారు. ముఖ్య నేతల బాధ్యతల్లోనూ మార్పుల దిశగా సంకేతాలు ఇస్తున్నారు. జనవరి నుంచి బస్సు యాత్రకు సిద్ధం అవుతున్నారు. ఇదే సమయంలో సజ్జల బాధ్యతలపై ఆసక్తి నెలకొంది.మాజీ సీఎం జగన్ జనవరి నుంచి పార్టీకి పూర్తి సమయం కేటాయించాలని నిర్ణయించారు. ఇందు కోసం గతంతో నిర్ణయించిన విధంగా కార్యకర్తలతో సమావేశాలకు షెడ్యూల్ సిద్ధం అవుతోంది. ఇక, బస్సు యాత్ర ద్వారా ప్రతీ పార్లమెంట్ పరిధిలో కార్యకర్తలతో సమావేశం కావాలని జగన్ తాజాగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పార్టీలోని ముఖ్య నేతల బాధ్యతల్లోనూ మార్పులు చేస్తున్నట్లు సమాచారం.పార్టీలో కీలకంగా ఉన్న సజ్జల, వైవీ, కొడాలి నాని, పేర్ని నాని, బొత్సా, కన్నబాబు వంటి నేతల బాధ్యతల పైన



జగన్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సాయిరెడ్డి పార్టీ వీడిన తరువాత జగన్ పక్కన ఈ నేతలు కీలకంగా మారారు. కొందరు సీనియర్లు పార్టీ వీడారు. ఇక.. ఇప్పుడు రీజనల్ నాయకత్వం పైన జగన్ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. అదే విధంగా పార్టీ అధికార ప్రతినిధులు.. సమన్వయం కోసం కొత్త టీం కు రూప కల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది.పార్టీ నేతలు బొత్సా, కన్నబాబు, శైలజానాథ్, సతీష్ రెడ్డి, మేకపాటి విక్రమ్, అనంత వెంకట రామి రెడ్డి, కల్యాణి, మార్గాని భరత్ వంటి వారికి కీలక బాధ్యతలు దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే, పార్టీ 2024 ఎన్నికల్లో ఓటమి తరువాత సజ్జల పైన కొందరు పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. జగన్ – పార్టీ మధ్య సమన్వయంలో విఫలమయ్యారనే చర్చలు జరిగాయి. ఒక దశలో సజ్జల పార్టీ ప్రత్యక్ష వ్యవహారాల నుంచి తప్పుకుంటారని ప్రచారం సాగింది. అయితే, వైవీ సుబ్బారెడ్డి సహా పలువురు నేతలు కేసులు ఎదుర్కొంటున్నారు.దీంతో.. సజ్జల విషయంలో ఎలాంటి నిర్ణయం ఇప్పటి వరకు జరగలేదు. కాగా.. కొంత కాలంగా తిరిగి సజ్జల పార్టీలో క్రియాశీలకంగా మారారు. కీలక అంశాల పైన స్పందిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డిపైన కూడా అనేక కేసులు నమోదయ్యాయి. అయితే వాటిలో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. సాయిరెడ్డి సైతం పరోక్షంగా జగన్ కోటరీ అంటూ సజ్జల పైనే విమర్శలు చేసినట్లు చర్చ ఉంది. కాగా.. ఇప్పుడు సజ్జల కీలకంగా తిరిగి వ్యవహరిస్తున్న తీరుతో జగన్ నిర్ణయం మారిందా, లేక త్వరలో జరిగే నేతల బాధ్యతల మార్పుల్లో సజ్జల పైనా నిర్ణయం ఉంటుందా అనేది పార్టీలో ఆసక్తి కరంగా మారుతోంది.

# Goa: PM Modi Unveils Lord Ram's World's Tallest Statue



Prime Minister Narendra Modi, during a ceremony in Goa, expressed his joy at unveiling the world's tallest statue of Lord Ram, just days after he had placed a sacred flag atop Ayodhya's Ram Mandir. This grand 77-foot bronze statue was crafted by the renowned sculptor Ram Sutar and is situated at the historic Shree Samsthan Gokarn Jeevottam Mutt in South Goa.Highlighting the significance of this event, Modi emphasized the 550-year legacy of the Shree Samsthan Gokarn Partagali Jeevottam Math. He outlined nine essential resolutions to achieve a developed India, including water conservation, tree planting, and adopting Swadeshi products. He also stressed promoting cleanliness, exploring India's diverse regions, and embracing natural farming methods as crucial steps.PM Modi further advocated for a healthier lifestyle, urging an increase in millet consumption and a 10% reduction in oil intake. He encouraged daily practices of yoga and sports and urged helping the poor in any possible way. According to Modi, these actions are vital for environmental protection and fostering responsible habits, contributing to national advancement.The Prime Minister also released a commemorative coin and a special postal stamp to mark the 550th anniversary of the Shree Samsthan Gokarn Jeevottam Mutt. During his speech, Modi celebrated the mutt's resilience over centuries, having withstood various challenges, including cyclones.Arriving at the mutt around 3:45 pm, Modi's visit was facilitated by a newly constructed helipad on the premises. After visiting the temple, he addressed a public gathering. The event was attended by Goa Governor Ashok Gajapathi Raju, Chief Minister Pramod Sawant, Union Minister Shripad Naik, and the entire state cabinet, marking one of the largest gatherings at the mutt in recent years.The impressive 77-foot bronze statue, created by the veteran sculptor Ram Sutar, is set to become a landmark. Ram Sutar is also known for the Statue of Unity in Gujarat. Goa's Public Works Department Minister, Digambar Kamat, noted that this installation enhances the mutt's spiritual and cultural importance.

# Cyclone Ditwah: India Dispatches Urgent Relief As PM Modi Assures Sri Lanka Of Solidarity

The devastating impact of Cyclone Ditwah on Sri Lanka has prompted condolences from Prime Minister Narendra Modi. He expressed sorrow for the lives lost and the extensive damage caused. Modi offered prayers for the affected families' safety and recovery.The cyclone, which struck Sri Lanka on Friday, resulted in the deaths of 46 people, while 23 remain missing. The Disaster Management Centre (DMC) reported that the storm could intensify over the next 12 hours, potentially worsening the situation across the island.In a message to Sri Lankan President Anura Kumara Dissanayake, Modi conveyed, "My heartfelt condolences to the people of Sri Lanka who have lost their loved ones due to Cyclone Ditwah. I pray for the safety, comfort, and swift recovery of all affected families. In solidarity with our closest maritime neighbour, India has urgently dispatched relief materials and vital HADR support under Operation Sagar Bandhu. We stand ready to provide more aid and assistance as the situation evolves. Guided by India's Neighbourhood



First policy and Vision MAHASAGAR, India continues to stand firmly with Sri Lanka in its hour of need."Heavy rainfall exceeding 300 mm (11.8 inches) over the last day led to landslides, particularly affecting the eastern and central parts of Sri Lanka. As a precaution, schools have closed, train services halted, and the Colombo Stock Exchange ended trading early due to persistent rain.Emergency operations are ongoing in severely impacted areas, with many roads obstructed by landslides. "We are continuing rescue operations in the worst-hit areas, but some villages are difficult to reach because roads are blocked by landslides…we are doing our best to get everyone to safety," Brigadier S. Dharmawickrema, Emergency Operations Director at the DMC, told Reuters. Over 43,991 individuals have sought refuge in schools and other shelters as their homes became uninhabitable.The cyclone's effects on transportation were notable, as several flights, including those from Muscat, Dubai, New Delhi, and Bangkok, were diverted from Colombo's Bandaranaike Intern ational Airport (BIA). According to Ports and Civil Aviation Minister Anura Karunathilake, further diversions to Trivandrum or Cochin airports in southern India may occur if conditions worsen.As Sri Lanka grapples with Cyclone Ditwah's aftermath, India stands ready to assist its neighbour further, illustrating the enduring bond between the two countries. With ongoing rescue efforts and international support, Sri Lanka aimsto navigate this challenging period and restore normalcy for its citizens.

# "She Sacrificed Power": DK Shivakumar Praises Sonia Gandhi Amid Karnataka Row




The ongoing power struggle between Siddaramaiah and DK Shivakumar over the Chief Minister's position has resurfaced, causing unrest within the Congress. This internal conflict comes after a series of electoral losses, and DK Shivakumar's remarks about Sonia Gandhi 'sacrificing power' added fuel to the fire. At an event in Bengaluru, he mentioned Sonia Gandhi's decision in 2004 to step aside for Manmohan Singh as Prime Minister.DK Shivakumar praised Sonia Gandhi's leadership, highlighting her 20-year tenure as Congress President. He noted that she declined the Prime Minister role even after being approached by then-President Abdul Kalam, instead endorsing Manmohan Singh. He described Singh as an exceptional economist with a background as the Reserve Bank Governor and Union Finance Minister. This reference was a subtle reminder of political sacrifices for the greater good.The call to replace Siddaramaiah has grown louder among MLAs supporting DK Shivakumar. They demand adherence to a 'deal' made post-2023 Assembly elections, which suggested a 2.5-year term for each leader. The halfway point has passed without any change, prompting reminders from Shivakumar's camp about the agreement. This includes another pointed comment by DK Shivakumar on the importance of keeping one's word.In response, Siddaramaiah has resisted the pressure from Shivakumar's supporters, who have also appealed to Congress leader Mallikarjun Kharge. Siddaramaiah has acknowledged "confusion" within the party and urged its core leadership to resolve the issue. Meanwhile, a statement on social media this morning suggested that Siddaramaiah is feeling the strain of the ongoing dispute.The Congress party has so far remained non-committal on the leadership issue. Until Kharge's recent comment about addressing the matter with Sonia and Rahul Gandhi, the party had not publicly acknowledged the leadership problem. Randeep Surjewala, who previously mediated peace, has blamed the BJP for stirring trouble. The BJP, on its part, is ready to exploit the situation with a planned no-confidence vote against the Congress government.Sources reveal that Kharge has communicated with Rahul Gandhi, stressing the need to resolve the leadership tussle before the Karnataka Assembly's winter session on December 8. Kharge is aware of the potential damage a divided Congress could face, especially with the BJP ready to challenge the party's stability. A Karnataka BJP leader mentioned the intent to bring a no-confidence motion, highlighting the vulnerability of the Congress government.The ongoing tension underscores the need for a resolution to prevent further discord within the Congress. As the winter session approaches, the leadership must act decisively to maintain party unity and stability in Karnataka. This internal conflict presents an opportunity for the BJP to challenge the Congress, making it crucial for the party to address the issue swiftly.

# Telangana Ex Minister Reacts To Pawan Kalyan's Comment



While addressing a public gathering in the Konaseema district yesterday, deputy CM Pawan Kalyan said " Certain Telangana leaders cast a bad eye on the coconut trees in Andhra" and thats why many of these trees are dying down.Kalyan gave the implication that the bad eye of certain Telangana leaders is the reason why the coconut plantation in Andhra region have taken a massive beating.Now it is the turn of ex Telangana minister Jagdishwar Reddy to react on this matter, and he had a pretty strong reaction. He classified Andhra Pradesh, deputy CM Pawan Kalyan as a low intelligence individual and said there is no drive to react to such a person.Andhra Pradesh Deputy CM Pawan Kalyan's comments about Telangana people's "dishti" on Konaseema coconuts has created an unnecessary & uncomfortable situation.Many in Telangana aren't very happy with Pawan Kalyan's comments about how coconut groves in Konaseema region in Andhra have withered down to the root because people in Telangana have cast an evil eye on their greenery.Former Telangana Minister Jagadish Reddy reacted sharply to Pawan's comments today."How can the gaze of those who haven't even been to Konaseema reach there? It is people from there (Andhra) who come to Telangana for livelihood", said Jagadish Reddy.Calling the comments, very 'low-intelligence' banter he even advised Pawan Kalyan's to get a talisman fixed to ward off any evil eye hereafter.

# What A Tale: David Beckham In Vizag, AP



The Andhra Pradesh government has taken the educational reforms at the state government schools very seriously. The same is to be understood if we look at the latest global activity that has happened at government school in Vizag.Incidentally global football sensation, and one of the most legendary players in the history of this sport, David Beckham arrived at the government School in Venkat Palem in Vizag yesterday and spent some quality time with the kids.He wasn't there for a show. He came to witness how children learn when classrooms shift from memorising lessons to leading their own learning.His visit brought attention to the work being done by Mantra4Change and Education Above All, who are helping schools move towards a model where students think independently, work in teams, and tackle real problems that matter to their lives.Former England football captain and UNICEF Goodwill Ambassador Sir David Beckham scheduled a visit to MJPAPBCWREIS (Mahatma Jyotiba Phule Andhra Pradesh Backward Classes Welfare Educational Institutions Society) residential school for girls at Kothavalasa in Visakhapatnam.The video of David Beckham casually playing football with the students at the school is now going viral on social media and the government is being appreciated for making something as big as this happen.

# Most Welcome Move: You Can Carry Irumudi In Flight Now!



The government of India and the civil aviation department were under the constant pressure from the Sabarimala Ayyappa pilgrims as their requested the authorities to allow the sacred Irumudi on the cabin luggage in flights.There has been this growing demand to allow the commute of Sabarimala pilgrims along with the sacred Irumudi along with them on the flight to the holy Sabarimala temple.In connection with this, the civil aviation minister of India, Ram Mohan Naidu has shared an interesting bit of information as he said he is pleased to announce an important decision taken for the convenience and spiritual comfort of Ayyappa devotees undertaking the holy pilgrimage to Sabarimala."Understanding the deep sentiments attached to the sacred Irumudi, the Ministry of Civil Aviation has decided to permit devotees to carry it with them on flights, ensuring their traditional practices remain uninterrupted. All necessary security aspects are being adhered to, while fully respecting the sentiments of the people." Rammohan Naidu tweeted earlier.This move reflects our unwavering commitment to safeguarding cultural values, religious traditions, and the devotional spirit cherished across our nation. The NDA kutami government remains dedicated to honoring the beliefs of every community and ensuring ease, respect, and dignity for all devotees, he concluded.This is the most welcome news for this Sabarimala pilgrims as they will now have the opportunity to carry the sacred Irumudi along with them on the flights to the sacred temple.

# Threat To DCM Pawan Kalyan: What's Happening?




It is already known that the cabinet ranking of the chief minister and deputy chief minister is held with the highest regard by the state police department. The same is the case with Andhra Pradesh, deputy chief minister, Pawan Kalyan, who is one of the most secured individuals in the state.However, it is now being established that there was one unexpected incident that happened while Pawan Kalyan was on the official visit to Razole earlier.During the visit of Deputy Chief Minister Pawan Kalyan to the Rajolu constituency on the 26th, an unknown person was seen moving very close to him.Even while Pawan Kalyan was inspecting coconut farms that were damaged because of the Shankaraguptham drain, and while he was talking with officials, this same person continued to stay near him during the later programs as well.The Deputy Chief Minister's office received information that this person is a worker of the YSRCP from the Rajolu constituency. His behavior and movements created suspicion.The officials from the Deputy Chief Minister's office took this matter to the attention of the Dr BR Ambedkar Konaseema district SP. They explained to the SP about his movements and how he managed to enter the event using a pass despite the doubts. They asked the SP to conduct a proper inquiry into the incident.

# Students in USA: India At Top Position!



It is already know that the United States is the top vaccination for the international student community, thanks to the education and employment facilities here.Now, India has topped the list of foreign students in the United States for the second consecutive year, backed by strong numbers that show how rapidly the student flow is growing. In the latest academic cycle, the US recorded 363,019 students from India, which accounts for 30.8 percent of all international students.This makes India the single largest source of foreign students, well ahead of other countries. Another recent count from US authorities placed the total number of active Indian students even higher, at 422,335, showing how big the overall presence has become.The rise is mainly driven by interest in technology, engineering, business and research based courses. Undergraduate enrolments have increased, and many students are choosing to remain in the country through the Optional Practical Training program, which creates strong career pathways.However, the situation also shows a few challenges. Graduate enrolments have dipped from 196,567 to 177,892, a fall that reflects tougher visa scrutiny and slow processing. Non degree and short term courses have also seen a small decline.Even with these concerns, India staying in the top position for a second year highlights the strong trust Indian families place in US education and the continuing demand for high quality global opportunities.







# గంభీర్.. ఏం నా చుట్టం కాదు: అశ్విన్



సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఘోర పరాజయానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఒక్కడినే బాధ్యుడిని చేయడం సరికాదని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఆటలో గెలుపోటములు సహజమని, ఈ ఘోర పరాజయానికి ఆటగాళ్లు కూడా బాధ్యులేనని అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయిన సంగతి తెలిసిందే.మరోవైపు సౌతాఫ్రికా 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. వరుసగా రెండో ఏడాది కూడా టీమిండియా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ కావడంతో గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్‌ను హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి తప్పించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించిన అశ్విన్.. గంభీర్‌కు అండగా నిలిచాడు. 'క్రికెట్ అనేది ఒక ఆట. గెలుపోటములు సహజం. జట్టును నడిపించడం అంత సులువు కాదు. ఈ ఘోర పరాజయానికి గంభీర్ కూడా బాధపడుతున్నాడు. మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఈ ఓటమికి గంభీర్ ఒక్కరినే బాధ్యుడిని చేయడం సరికాదు. జట్టులో ప్రతీ ఒక్కరు ఈ ఓటమికి బాధ్యులే. భారత క్రికెట్ ఆర్థికంగా చాలా బలమైనది. అందుకే జట్టు ఓటమిపై తీవ్ర చర్చ జరుగుతుంది.హెడ్ కోచ్ బ్యాట్ పట్టుకొని మైదానంలోకి దిగి ఆడలేడు కదా? ఆటగాళ్లు కూడా బాధ్యతాయుతంగా ఉండాలి. ఓటమికి ఒక్కరినే నిందించడం సరికాదు. కోచ్, కెప్టెన్ టీమ్ కాంబినేషన్‌పై నిర్ణయాలు తీసుకుంటారు. కానీ మన జట్టులోని ఆటగాళ్లలో ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా ఆడినట్లు కనిపించడం లేదు. పిండి కొద్ది రొట్టె అంటారు. అసలు పిండే లేకుంటే రొట్టెలు ఎలా చేస్తారు? గంభీర్‌ను వెనకేసుకురావడానికి అతను ఏం నా చుట్టం కాదు. తప్పుడు జరగడం సహజం. అయితే ఇలాంటి ఘోర పరాజయాలు ఎదురైనప్పుడు జవాబుదారీతనంగా ఉండటం కీలకం. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకొని సరిదిద్దుకోవాలి.'అని అశ్విన్ వివరించాడు.

# చరిత్ర సృష్టించిన సీఎస్‌కే సెన్సేషన్.. రోహిత్ వరల్డ్ రికార్డ్ బద్దలు!




చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) సెన్సేషన్ ఆయుష్ మాత్రే చరిత్ర సృష్టించాడు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. మూడు ఫార్మాట్ల దేశవాళీ క్రికెట్‌లో సెంచరీలు బాదిన అతిపిన్న వయస్కుడిగా నిలిచాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో సెంచరీ చేయడం ద్వారా ఆయుష్ మాత్రే ఈ ఫీట్ సాధించాడు.ఈ టోర్నీలో ముంబై జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయుష్ మాత్రే.. విదర్భతో జరిగిన మ్యాచ్‌లో 53 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్స్‌లతో 110 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆయుష్ మాత్రే అజేయ శతకంతో ఈ మ్యాచ్‌లో ముంబై 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇప్పటికే ఫస్ట్ క్లాస్, లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీలు బాదిన ఆయుష్ మాత్రే తాజాగా టీ20ల్లోనూ శతకాన్ని అందుకున్నాడు. దాంతో రోహిత్ పేరిట ఉన్న అరుదైన రికార్డ్‌ను అధిగమించాడు.రోహిత్ శర్మ 19 ఏళ్ల 339 రోజుల వయసులో మూడు ఫార్మాట్ల దేశవాళీ క్రికెట్‌లో సెంచరీలు బాదగా.. ఆయుష్ మాత్రే 18 ఏళ్ల 135 రోజుల వయసులోనే ఈ ఫీట్ సాధించాడు. దేశవాళీ టీ20ల్లో ముంబై తరఫున రోహిత్ 2007లో సెంచరీ బాది ఈ ఫీట్ సాధించాడు. 18 ఏళ్లుగా చెక్కు చెదరకుండా ఉన్న ఈ రికార్డ్‌ను తాజాగా ఆయుష్ మాత్రే అధిగమిం చాడు.లక్నో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన విదర్భ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 192 పరుగులు చేసింది. అథర్వ టైడ్(64), అమన్ మోఖడే(61) హాఫ్ సెంచరీలతో రాణించారు. ముంబై బౌలర్లలో సాయిరాజ్ పాటిల్, శివమ్ దూబే మూడేసి వికెట్లు తీయగా.. అథర్వ అంకోలేకర్ రెండు వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ తీసాడు.అనంతరం ముంబై 17.5 ఓవర్లలోనే 3 వికెట్లకు 194 పరుగులు చేసి గెలుపొందింది. సూర్యకుమార్ యాదవ్(35), శివమ్ దూబే(39) టాప్ స్కోరర్లుగా నిలిచారు. దర్శన్ నల్కండే, పార్థ్ రెఖడే, యష్ ఠాకూర్ తలో వికెట్ తీసారు.

# మూవీ రివ్యూ : 'రివాల్వర్ రీటా'




**నటీనటులు:** కీర్తి సురేష్- రాధిక శరత్ కుమార్- సునీల్- అజయ్ ఘోష్- జాన్ విజయ్- సూపర్ సుబ్బరాయన్- రెడిన్ కింగ్స్ లీ తదితరులు
**సంగీతం:** సీన్ రోల్డాన్
**ఛాయాగ్రహణం:** దినేష్ కృష్ణన్
**నిర్మాతలు:** సుధన్ సుందరం- జగదీష్ పళనిస్వామి
**రచన-దర్శకత్వం:** జేకే చంద్రు

**'మహానటి'తో గొప్ప పేరు సంపాదించిన కీర్తి సురేష్.. ఆ తర్వాత అనేక లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసింది. కానీ అవేవీ పెద్దగా ఫలితాన్నివ్వలేదు. ఇప్పుడామె 'రివాల్వర్ రీటా' అవతారం ఎత్తింది. జేకే చంద్రు రూపొందించిన ఈ చిత్రం.. ఈ రోజే తెలుగు-తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** పాండిచ్చేరికి చెందిన రీటా (కీర్తి సురేష్) ఒక రెస్టారెంట్లో పని చేస్తుంటుంది. తండ్రి లేని ఆమె.. తల్లితో పాటు అక్క-చెల్లితో కలిసి కష్టపడి బతుకుతుంటుంది. రీటా ఒక రోజు తన అక్క కూతురు పుట్టిన రోజు వేడుకకు రెడీ అవుతున్న టైంలో పాండిచ్చేరిలో పెద్ద రౌడీ అయిన డ్రాకులా పాండ్యన్ (సూపర్ సుబ్బరాయన్) అనుకోకుండా వాళ్లింటికి వచ్చి ప్రాణాలు కోల్పోతాడు. దీంతో అతడి శవాన్ని ఏం చేయాలో తెలియక అయోమయంలో పడుతుంది రీటా కుటుంబం. ఇంతలో పాండ్యన్ కొడుకు బాబీ (సునీల్) తన తండ్రి కోసం వెతకడం మొదలుపెడతాడు. పాండ్యన్ చావు కోసం ఎదురు చూస్తున్న గ్యాంగ్స్ మధ్య తన శవం కోసం కొట్లాట మొదలవుతుంది. ఇంకోవైపు పోలీసుల కళ్లు రీటా కుటుంబం మీద పడతాయి. వీళ్లందరినీ తప్పించుకుని ఈ సమస్య నుంచి రీటా కుటుంబం బయటపడిందా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** క్రైమ్ కామెడీల్లో చెప్పుకోదగ్గ కథ గురించి ప్రేక్షకులకు పెద్దగా పట్టింపు ఉండదు. కథనం ఎలా ఉందన్నదే చూస్తారు. డబ్బు చుట్టూనో లేదంటే ఏదైనా విలువైన వస్తువు చుట్టూనో.. లేదంటే ఒక హత్య చుట్టూనో తిరిగే ఈ కథలకు కథనమే చాలా ముఖ్యం. రేసీ స్క్రీన్ ప్లే.. ఆసక్తికర మలుపులు.. సిచువేషనల్ కామెడీ.. ఇవి ఉన్నాయంటే ఈ జానర్ సినిమాలను ఓ వర్గం ప్రేక్షకులు నెత్తిన పెట్టుకుంటారు. కానీ ఈ దినుసులు సరిగా కుదరకపోతే మాత్రం మొత్తం వంటకం తేడా కొట్టేస్తుంది. 'రివాల్వర్ రీటా'లో అదే జరిగింది. కథ మాత్రమే కాకుండా కథనం కూడా మరీ రొటీన్ గా సాగడం.. ఎన్నో సినిమాల్లో చూసిన సన్నివేశాలే ఇందులోనూ కనిపించడం.. కీర్తి సురేష్ నుంచి ప్రేక్షకులు ఆశించే పెర్ఫామెన్స్ ఏమీ లేకపోవడంతో 'రివాల్వర్ రీటా' ఒక సాధారణ చిత్రంగా మిగిలిపోయింది.
నయనతార ప్రధాన పాత్రలో కొన్నేళ్ల ముందు 'కొకో కోకిల' అనే ఒక సినిమా వచ్చింది గుర్తుందా? 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ డెబ్యూ మూవీ అది. ఆ డార్క్ క్రైమ్- కామెడీ థ్రిల్లర్ అంటే ఎలా ఉండాలో అదొక బెంచ్ మార్క్ సెట్ చేసింది కోలీవుడ్లో. పైకి అమాయకంగా కనిపించే అమ్మాయి.. అనుకోకుండా తన ఫ్యామిలీతో ఒక క్రైంలో భాగమై.. దాన్నుంచి బయటపడడానికి ఏం చేసింది.. తన తెలివితేటలతో అందరి ఆట ఎలా కట్టించిందనే కథతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా.. వినోదాత్మకంగా సాగిన చిత్రమిది. 'రివాల్వర్ రీటా' దర్శకుడు జేకే చంద్రుకు కూడా ఆ సినిమానే స్ఫూర్తిగా నిలిచినట్లుంది. ఐతే స్ఫూర్తి పొందడం వరకు ఓకే కానీ.. అతను దాదాపుగా అదే కథతోనే ఈ సినిమా తీశాడు. కానీ అందులో ఉన్నవి.. ఇందులో లేనివి ఏంటంటే.. కొత్తదనం-ఉత్కంఠ-వినోదం. 'రివాల్వర్ రీటా' లాంటి కథలు ఇండియన్ స్క్రీన్ మీద ఇలాంటి కథలో కోకొల్లలుగా వచ్చాయి. వాటి నుంచి భిన్నంగా నిలబెట్టే అంశాలేవీ ఇందులో లేవు. పేరుకు సినిమాలో ట్విస్టులు చాలానే ఉన్నాయి కానీ.. అవేవీ ప్రేక్షకులను ఆశ్చర్యపరచవు. కొంచెం కూడా థ్రిల్ పంచవు. కామెడీ కూడా ఇలాంటి ఫీలింగే ఇస్తుంది. బలవంతంగా నవ్వాలనుకున్నా నవ్వు రాని పరిస్థితి.
పాండిచ్చేరిలో ఒక పెద్ద రౌడీ.. దారి తప్పి అనుకోకుండా హీరోయిన్ ఇంట్లోకి వస్తాడు. హీరోయిన్ తల్లి హడావుడిలో ఒక దెబ్బకొడితే చనిపోతాడు. ఈ క్రైమ్ నుంచి హీరోయిన్ కుటుంబం తప్పించుకోవడానికి వాళ్లు ప్రయత్నిస్తుంటే.. వాళ్ల వెంట పడే రౌడీలు, పోలీసులతో క్యాట్ అండ్ మౌస్ గేమ్ లాగా నడుస్తుంది 'రివాల్వర్ రీటా'. నలుగురు ఆడవాళ్లుండే ఇంట్లో ఒక రౌడీ చనిపోవడంతో పెద్ద టెన్షన్ బిల్డ్ అవ్వాలి.. ఉత్కంఠ రేగాలి కానీ.. అలాంటి ఫీలింగే రానివ్వకుండా చాలా తేలిగ్గా ఆరంభ సన్నివేశాలను లాగించేయడంతోనే 'రివాల్వర్ రీటా' మొదట్లో చప్పబడిపోయింది. ఈ నేరం నుంచి బయటపడడానికి హీరోయిన్ ఫ్యామిలీ తర్వాత చేసే ప్రయత్నాలు కూడా ఆసక్తికరంగా అనిపించవు. మరోవైపు రౌడీ గ్యాంగుల మధ్య గొడవలు.. ఎత్తులు పైఎత్తులు కూడా ఉత్కంఠభరితంగా అనిపించవు. ఒకరినొకరు మోసం చేయడం.. చంపుకోవడం.. ఇలా కథలో ట్విస్టులు వస్తాయి కానీ.. అవేమీ థ్రిల్లింగ్ గా అనిపించవు. కీర్తి సురేష్ కు ఓ మోస్తరు పాత్ర ఇచ్చినా తన పెర్ఫామెన్సుతో దాన్ని ఇంకో స్థాయికి తీసుకెళ్తుంది. కానీ తన పాత్రను మరీ సాధారణంగా రాసుకున్నాడు దర్శకుడు. ఆమె ప్రత్యేకతను చాటే సన్నివేశాలే ఇందులో లేకపోయాయి. క్లైమాక్సులో ఆ క్యారెక్టర్ కొంచెం పర్వాలేదనిపిస్తుంది. అక్కడొచ్చే మలుపులు కూడా పర్వాలేదు. కానీ అప్పటికే సినిమా ప్రేక్షకులకు భారంగా మారడంతో.. పతాక సన్నివేశాల వల్ల పెద్దగా ప్రయోజనం లేకపోయింది. మొత్తంగా చూస్తే రొటీన్ కథాకథనాలు.. ఇంటెన్సిటీ లేని సన్నివేశాల వల్ల 'రివాల్వర్ రీటా' పూర్తిగా మిస్ ఫైర్ అయింది.

**నటీనటులు:** కీర్తి సురేష్ నటించిందంటే.. సినిమా ఎలా ఉన్నా తన పెర్ఫామెన్స్ బాగుంటుంది. కానీ 'రివాల్వర్ రీటా' మాత్రం ఆ కోవలో చేరదు. రీటా పాత్రలో ఏ ప్రత్యేకతా లేకపోవడంతో కీర్తి పెర్ఫామెన్స్ కూడా సాధారణంగా అనిపిస్తుంది ఇందులో. ఆమె చూడ్డానికి బాగుంది. హావభావాలు ఓకే. రాధిక శరత్ కుమార్ తల్లి పాత్రలో రాణించింది. ఫైట్ మాస్టర్ సూపర్ సుబ్బరాయన్ పాండ్యన్ పాత్రలో ఓకే అనిపించాడు. ఆయన కొడుకు పాత్రలో సునీల్ గురించి మాట్లాడుకోవడానికేమీ లేదు. తన లుక్ బాగుంది కానీ.. పాత్ర తేలిపోయింది. అజయ్ ఘోష్ క్యారెక్టర్ ఓకే. జాన్ విజయ్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఇలాంటి కామెడీ పోలీస్ పాత్రలు అతను చాలానే చేశాడు. రెడిన్ కింగ్స్ లీ కామెడీ పర్వాలేదనిపిస్తుంది. మిగతా ఆర్టిస్టులంతా మామూలే.

**సాంకేతిక వర్గం:** 'రివాల్వర్ రీటా' టెక్నికల్ గా ఓ మోస్తరుగా అనిపిస్తుంది. బిట్ సాంగ్స్ తప్ప ఫుల్ లెంగ్త్ పాటలు లేని ఈ చిత్రంలో సీన్ రోల్డాన్.. సినిమా శైలికి తగ్గ నేపథ్య సంగీతం అందించాడు. దినేష్ కృష్ణన్ ఛాయాగ్రహణం బాగుంది. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. జేకే చంద్రు రచయితగా.. దర్శకుడిగా.. రెండు రకాలుగా నిరాశపరిచాడు. హాలీవుడ్ నుంచి కోలీవుడ్ వరకు వచ్చిన అనేక క్రైమ్ కామెడీ సినిమాల నుంచి సన్నివేశాలను ఏరుకుని ఈ కథ రాసుకున్నట్లుందే తప్ప.. అతను కొత్తగా ఏమీ చూపించలేకపోయాడు. అక్కడక్కడా కొంచెం కామెడీ పండించగలిగినా.. ఉత్కంఠ రేకెత్తించేలా కథనాన్ని నడిపించలేకపోయాడు.

# ఎన్టీఆర్, నీల్ మూవీ.. ఆ యాక్టర్ హింట్ ఇచ్చేశాడహో..!



దేవర తర్వాత ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ తో ఒక భారీ సినిమా చేస్తున్నాడన్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను ఇంటర్నేషనల్ రీచ్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ క్యారెక్టర్.. మాస్ యాక్షన్ అంతా కూడా వేరే లెవెల్ అంటున్నారు. ఐతే ఎన్టీఆర్, నీల్ సినిమాలో మలయాళ స్టార్ ఒకరు ప్లేస్ అన్నారన్న టాక్ కొన్నాళ్లుగా నడుస్తుంది. మలయాళంలో తన స్టైల్ లో సినిమాలు చేస్తూ వెళ్తున్న టోవినో థామస్ ఎన్టీఆర్ నీల్ కాంబో సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నారని వార్తలు వచ్చాయి. ఐతే అది అఫీషియల్ గా మాత్రం ఎవరు చెప్పలేదు.లేటెస్ట్ గా టోవినో థామస్ IFFI అవార్డ్ ఫంక్షన్ కి వెళ్తే అక్కడ ఈ ప్రశ్న ఎదురైంది. ఎన్టీఆర్ నీల్ సినిమాలో మీరు ఉన్నారన్న వార్తలు వస్తున్నాయి దానిపై మీ రియాక్షన్ అని అడిగితే.. అది నేను ఇప్పుడు చెప్పలేను అని అన్నాడు. సో లేదు కాదు అన్న ఆన్సర్ కాకుండా ఇలా చెప్పలేనని ఒక కన్ ఫ్యూజింగ్ స్టేట్మెంట్ ఇచ్చాడు టోవినో థామస్. సో ఈ కామెంట్ తోనే అతను నీల్, ఎన్టీఆర్ సినిమాలో భాగం అవుతున్నాడని క్లారిటీ ఇస్తుంది.మలయాళంలో డిఫరెంట్ సినిమాలు చేస్తూ తన సత్తా చాటుతున్న టోవినో థామస్ అలాంటి స్టార్ ఇప్పుడు ఎన్టీఆర్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నాడంటే ఆ సినిమాపై మరింత ఎక్స్ పెక్టేషన్స్ పెరుగుతాయి. ఇంతకీ నీల్, ఎన్టీఆర్ సినిమాలో టోవినో థామస్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది. ఆయన్ను ఎలా వాడుకుంటాడన్న డిస్కషన్ మొదలైంది. టోవినో థామస్ కూడా తన సోలో సినిమాలతో పాటు స్టార్ కాంబినేషన్స్ తో కూడా ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు.ఎన్టీఆర్ నీల్ సినిమాతో టోవినో థామస్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. తన మలయాళ సినిమాలతోనే తెలుగు ఆడియన్స్ కు దగ్గరైన టోవినో థామస్ తప్పకుండా తారక్ సినిమాతో ఇక్కడ మరింత క్రేజ్ తెచ్చుకుంటాడని చెప్పొచ్చు. ఐతే నీల్, ఎన్టీఆర్ సినిమాకు మొన్నటిదాకా డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉండగా ఇప్పుడు దానికి మించిన టైటిల్ ఒకటి చూస్తున్నారట. మైత్రి రవి శంకర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసేలా సినిమా ఉంటుందని ఇంటర్నేషనల్ రీచ్ ఉంటుందని అన్నారు.ఈ సినిమాలో కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. కె.జి.ఎఫ్ 1 %ఁ% 2, సలార్ సీజ్ ఫైర్ తో డైరెక్టర్ గా ప్రశాంత్ నీల్ స్టామినా ఏంటో ప్రూవ్ అయ్యింది. ఐతే ఈసారి మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తో నీల్ నెక్స్ట్ లెవెల్ మాస్ బ్లాస్ట్ తో రాబోతున్నారు. ఈ సినిమాను 2026 సమ్మర్ రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM